పక్కనే నిల్చున్నారు.. అయినా మాటల్లేవ్..

- ఒకే వేదికపై ప్రత్యర్థి పార్టీలకు చెందిన నేతలు
- బాలాపూర్ గణేశ్ శోభాయాత్రలో ఆసక్తికర పరిణామం


గణేశ్ శోభాయాత్రలో ఒకే ఫ్రేమ్‌లో కనిపించిన సబిత, పారిజాత, అనిత

సరూర్‌నగర్, సెప్టెంబరు 17 (ఆంధ్రజ్యోతి): గతంలో ఒకే పార్టీలో ఉన్న ముగ్గురు మహిళా నేతలు ప్రస్తుతం ఉప్పూనిప్పులా మారారు. వారిలో ఇద్దరు పార్టీ మారగా, ఒకరు మాత్రం అదే పార్టీలో కొన సాగుతున్నారు. అయితే ఆ ముగ్గురూ మంగళవారం బాలాపూర్‌లో జరిగిన గణేశ్ శోభాయాత్రలో ఒకే ఫ్రేమ్‌లో కనిపించారు. వారే మేయర్ పారిజాత, జడ్పీ మాజీ చైర్మన్ అనిత, ఎమ్మెల్యే సబితారెడ్డి. బాలాపూర్ గణేశ్ లడ్డూ వేలం ప్రక్రియ ప్రారంభానికి ముందే అతిథులను బొడ్రాయి వద్ద గల ఓ ఇంటిపైకి ఆహ్వానిస్తుంటారు. ఈసారి సైతం సదరు ఇంటిపైకి ఎమ్మెల్యే సబితారెడ్డి, మేయర్ పారిజాతారెడ్డి, జడ్పీ మాజీ చైర్మన్ అనితారెడ్డి చేరుకుని పక్కపక్కనే నిల్చున్నారు. సబిత పక్కన బీఆర్ఎస్ మహిళా నేత వంగేటి లక్ష్మీరెడ్డి ఉన్నారు. ప్రొటోకాల్ ప్రకారం వారు స్పీచ్ ఇచ్చారు. పారిజాత, అనిత గతంలో బీఆర్ఎస్‌లో కొనసాగుతూ ఎమ్మెల్యే సబిత వెంటే ఉన్నారు. తర్వాత మేయర్ పారిజాత, జడ్పీ మాజీ చైర్మన్ అనిత కాంగ్రెస్‌లో చేరడంతో వారి మధ్య దూరం పెరిగింది. దాంతో ఆ ముగ్గురూ ఒకే ఫ్రేమ్‌లో కనిపించడంతో ప్రతి ఒక్కరూ ఆసక్తిగా చూశారు. ఒకరి నొకరు పలకరించుకుంటారేమో అని ఎదురు చూశారు. కానీ పారిజాత, అనిత ఓ వైపు చూస్తూ నిల్చోగా, సబిత తన పక్కన ఉన్న లక్ష్మితో ముచ్చటిస్తూ కనిపించారు. దీంతో 'నాడు చెట్టపట్టాలేసుకుని మన ఊరికి వచ్చింది ఈ ముగ్గురేనా?.. ఇప్పుడేమో ఉత్తర దక్షిణ ధృవాలుగా ఉన్నారు..!' అని స్థానికులు గుసగుసలాడుకోవడం కనిపించింది.

ప్రణీత్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సబిత పరామర్శ

సరూర్‌నగర్, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): పుట్టిన రోజు నాడే మృత్యు ఒడికి చేరిన మీర్‌పేట్‌కు చెందిన ప్రణీత్ కుటుంబ సభ్యులను మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి మంగళవారం పరామర్శించారు. మీర్‌పేట్ అయోధ్య నగర్‌కు చెందిన అడుప రవి-సునీత దంపతుల చిన్న కుమారుడు ప్రణీత్ ఉన్నత విద్యాభ్యాసం కోసం కెనడాకు వెళ్లి, ఆదివారం తన పుట్టిన రోజు సందర్భంగా స్నేహితులతో కలిసి ఓ సరస్సుకు వెళ్లి ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తూ అందులో మునిగి మరణించిన సంగతి విదితమే. కాగా ఈ విషాద వార్త తెలుసుకున్న సబిత.. మంగళవారం రవి ఇంటికి వెళ్లి వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ప్రణీత్ మృతదేహాన్ని త్వరగా తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆమె కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి కేటీఆర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలియజేశారు. వీలైనంత త్వరగా మృతదేహం ఇంటికి చేరేలా కృషి చేస్తానని ఆమె సబిత భరోసా ఇచ్చారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

వనస్థలిపురం, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు వారు ఎంచుకున్న రంగంలో రాణించాలని ది సీనియర్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎండీ కేవీ సుబ్బయ్య సూచించారు. గత పదవ తరగతి, ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురికి మంగళవారం సొసైటీ సుభద్రనగర్ శాఖలో సుబ్బయ్య చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని రాణించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో శాఖ మేనేజర్ వి.శివరాజ్యం, ఎం.విజయ్‌కుమార్, వి.కృష్ణారావు, వి.నవనీత తదితరులు పాల్గొన్నారు.

హాష్ ఆయిల్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

కొత్తపేట, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): హషీస్ ఆయిల్ విక్రయించడానికి యత్నిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి 632 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకోగా, మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఎస్‌హెచ్‌ఓ కే.వినోద్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశాలోని కోరాపుట్‌కు చెందిన ఘజీరాం కాశీరాం పంగీ(26), అతడి బంధువు జగన్నాథ్ కాముడి(28) పండ్ల వ్యాపారం చేస్తున్నారు. కోరాపుట్ నుంచి పండ్లు తీసుకొచ్చి సుల్తాన్‌బజార్‌లో అమ్ముతుంటారు. వారు ఒడిశా నుంచి పండ్లతో పాటు హాష్ ఆయిల్‌ను నగరానికి తీసుకొచ్చి విక్రయించేవారు. ఈ క్రమంలో ఈ నెల 15న జగన్నాథ్ కాముడి సీతాఫలం పండ్లను సుల్తాన్ బజార్‌లో అమ్మడానికి ఘజీరాం కాశీరాం పంగీని పంపాడు. పండ్లతో హాష్ ఆయిల్ అందజేసి తాను సూచించిన వ్యక్తులకు విక్రయించాలని చెప్పాడు. 16వ తేదీ రాత్రి వరకు పండ్లను విక్రయించిన అతడు హషీస్ ఆయిల్‌తో ఎన్టీఆర్‌నగర్ మార్కెట్ వద్దకు చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న ఎస్‌ఓటీ పోలీసులు, ఎల్బీనగర్ పోలీసులతో కలిసి కాశీరాం పంగీని అదుపులోకి తీసుకున్నాడు. జగన్నాథ్ కాముడి పరారీలో ఉన్నాడు.

ఇద్దరు కుమార్తెలతో సహా మహిళ అదృశ్యం


పిల్లలతో భాగ్యలక్ష్మి(ఫైల్)

మన్సూరాబాద్, సెప్టెంబర్ 16(ఆంధ్రజ్యోతి): ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో సహా అదృశ్యమైన ఘటన నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. నాగోల్‌లోని బండ్లగూడ కృషినగర్‌లో నివసించే కాకినాడ జిల్లా ఉప్పాడ మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన చింతపల్లి నరేంద్రరెడ్డికి 2017లో భాగ్యలక్ష్మితో వివాహమైంది. ఆమెకు రెండో వివాహం కాగా, అప్పటికే ఓ కుమార్తె ఉంది. అయితే ఆమె ఎక్కువగా ఫోన్ మాట్లాడుతుండగా భాగ్యలక్ష్మి తల్లిదండ్రులతో పాటు నరేంద్రరెడ్డి మందలించారు. సోమవారం ఉద్యోగానికి వెళ్లిన భర్తకు ఫోన్ చేసిన భాగ్యలక్ష్మి వినాయక మండపం వద్ద భోజనానికి వెళ్తున్నట్లు చెప్పింది. రాత్రి వచ్చి చూడగా ఇంటికి తాళం వేసి ఉండటంతో చుట్టుపక్కల వారిని, బంధువులను ఆరా తీయగా భార్య, ఇద్దరు కూతుళ్లు శ్రావణలక్ష్మీ, గగనశ్రీల ఆచూకీ లభించలేదు. నరేంద్రరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అరవింద్ అనే వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు అతడు పేర్కొన్నాడు.


కొత్తపేట చౌరస్తాలో గణనాథులకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్సీ దయానంద్, పీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డి తదితరులు


సైదాబాద్‌లో గణనాథులకు స్వాగతం పలుకుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

గంగమ్మ ఒడికి చేరిన పార్వతీ పుత్రుడు

దిల్‌సుఖ్‌నగర్, సెప్టెంబర్17(ఆంధ్రజ్యోతి): పదకొండు రోజుల పాటు విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరుని విగ్రహాలు మంగళవారం మినీట్యాంక్‌బండ్‌పైకి తరలిరావడంతో ఆ ప్రాంతమంతా భక్తులతో కిటకిటలాడింది. పార్వతీ తనయునికి విశేష పూజలు నిర్వహించిన భక్తులు చివరిగా అనంతచతుర్దశి రోజైన పదకొండవ రోజు గంగమ్మ ఒడికి చేర్చారు. వేలాది సంఖ్యలో నిమజ్జనానికి తరలివచ్చిన విగ్రహాలను తిలకించేందుకు కుటుంబ సమేతంగా భక్తులు మినీట్యాంక్ బండ్‌కు రావడంతో చెరువుకట్ట ప్రాంతం భక్తులతో నిండిపోయింది.


నిమజ్జనాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులతో కిటకిటలాడుతున్న మినీట్యాంక్‌బండ్


బోటు ద్వారా సరూర్‌నగర్ చెరువులో తిరుగుతూ ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీసీపీ చల్లా ప్రవీణ్‌కుమార్

విస్తృత ఏర్పాట్లు..

గణనాథుని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు చెరువు కట్టపై 8 పెద్ద క్రేన్లు ఏర్పాటు చేశారు. నీటిలో తేలాడే విగ్రహాలను 2 బోట్ల ద్వారా చెరువు లోపలికి తరలించారు. భక్తులకు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ఉండేందుకు కట్టపై ఉన్న రెయిలింగ్‌కు సమాంతరంగా ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి ఎవరినీ లోపలికి అనుమతించలేదు. ఎల్బీనగర్ జోన్ పోలీసులు మినీట్యాంక్ బండ్‌పై, నిమజ్జన ఊరేగింపు పరిసర ప్రాంతాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలతో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కంట్రోల్ రూం నుంచి కదలికలను పరిశీలించారు. ఎల్బీనగర్ జోన్ డీసీపీ చల్లా ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య, సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది నిమజ్జన బందోబస్తు చేపట్టారు.


చంపాపేటలో ప్రసాదం పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సామ సుందర్‌రెడ్డి


చాదర్‌ఘాట్ చౌరస్తాలో అన్నదానం చేస్తున్న బీఎంఎస్ అధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి బి.నర్సింగ్‌రావు తదితరులు


గడ్డిఅన్నారంలో ప్రసాదం పంపిణీ చేస్తున్న మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి, జంగారెడ్డి, నగేష్ తదితరులు


గడ్డిఅన్నారంలో ఇల్లెందుల కుటుంబీకుల ఆధ్వర్యంలో జాంగ్రీల పంపిణీ


మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద నిమజ్జనానికి వచ్చిన భక్తులకు వాటర్ బాటిళ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి


చంపాపేటలో నిర్వహించిన వినాయకుని శోభాయాత్రలో కళాకారుల విన్యాసాలు


న్యూనాగోల్ వినాయకుడి లడ్డూను రూ.6,81,000లకు కైవసం చేసుకున్న రావి రవిప్రతాప్‌రెడ్డి


హయత్‌నగర్ వినాయకనగర్ కాలనీలో రూ. 2,41,000లకు లడ్డూను కైవసం చేసుకున్న ఆవుల సత్యనారాయణ


కొత్తపేట పీవీటీ మార్కెట్‌లో వినాయకుని లడ్డూను రూ.2.01 లక్షలకు కైవసం చేసుకున్న పల్లవి హ్యాండ్లూమ్స్‌కు చెందిన జెల్ల చంద్రశేఖర్


శ్రీలక్ష్మీ అంబికా రెసిడెన్సీలో నిర్వహించిన వేలంలో లడ్డూను రూ.2.11 లక్షలకు కైవసం చేసుకున్న సాగర్‌గుప్తా, వినోద దంపతులు.. పట్టువస్త్రాలను రూ.1.08 లక్షలకు దక్కించుకున్న అరుణ


లలితానగర్‌లోని గడ్డిఅన్నవర క్షేత్ర వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన గణనాథుని లడ్డూను రూ.1,11,116 లకు దక్కించుకున్న ఆలయ చైర్మన్ వూర నర్సింగుప్తా


సలీంనగర్‌లోని సాయి సంస్థాన్‌లో లడ్డూను విష్ణువర్ధన్‌రెడ్డితోపాటు మరో భక్తుడు రూ.41వేలకు దక్కించుకున్నట్లు ప్రకటిస్తున్న సంస్థాన్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్‌రెడ్డి


గడ్డిఅన్నారం గౌడ్‌బస్తీలో లడ్డూను రూ.3.06 లక్షలకు దక్కించుకున్న వ్యాపారవేత్త బి.పాండుగౌడ్


హయత్‌నగర్ శివగంగా కాలనీలో రూ. 1,60,111లకు లడ్డూను దక్కించుకున్న కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తొంట బాబు


జీవీఆర్ కాలనీలో రూ. 3.60 లక్షలకు దక్కించుకున్న శ్రీధర్


ఎస్ఆర్ఎల్ కాలనీలో రూ 85,000లకు కైవసం చేసుకున్న బాకారం లక్ష్మి, సత్యనారాయణ దంపతులు


చంపాపేటలో క్రికెట్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన వినాయకుని లడ్డూను దక్కించుకున్న హనుమాన్ ఆలయ మాజీ డైరెక్టర్ బసిగూడెం జంగారెడ్డి


భజరంగ్ యూత్ క్లబ్ వారు ఏర్పాటు చేసిన గణపయ్య లడ్డూను సొంతం చేసుకున్న సోమ శ్రీనివాస్‌గుప్తా

సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే

- సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నేత పరశురాం


నల్ల జెండాలతో నిరసన తెలుపుతున్న సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ నేతలు

ఎల్బీనగర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమేనని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు ఎం.పరశురాం అన్నారు. సెప్టెంబర్ 17 విద్రోహ దినం పాటిస్తూ సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌నగర్‌లో నల్ల జెండాలు ప్రదర్శించి నిరసన తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అమరవీరుల త్యాగాలు, పోరాటాలను పక్కదోవ పట్టిస్తూ వీలీనం, విమోచనం అంటూ వక్రీకరిస్తున్నాయని విమర్శించారు. రియాజ్, లక్ష్మణ్, మంగయ్య, నర్సింహులు, నవీన్, రోహిత్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో..

హయత్‌నగర్ మండల సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఏగురవేశారు. ఆయన మాట్లాడుతూ.. దేశానికి 1947లో స్వాతంత్ర్యం వస్తే తెలంగాణకు 1948 సెప్టెంబర్ 17న వచ్చిందన్నారు. నిజాం తాబేదారుల అరాచకాల నుంచి విముక్తి చేసేందుకు ఆంధ్ర మహాసభ ద్వారా ప్రజలను చైతన్యం చేసిన ఘనత సీపీఐదని ఆయన అన్నారు. సాయుధ పోరాటంలో పాల్గొన్న వ్యక్తుల వివరాలను పాఠ్యాంశాలలో పెట్టాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు

అబ్దుల్లాపూర్‌మెట్‌లో..

సీపీఎం ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్‌మెట్‌లో విజయవాడ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్మభిక్షం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీర తెలంగాణ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహ, శివకుమార్, ముత్యాలు, శ్రీశైలం, జంగయ్య, శ్రీనివాస్, ఆలేటీ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

చాదర్‌ఘాట్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): సెప్టెంబర్ 17న తెలంగాణకు విద్రోహ దినమేనని పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు అన్నారు. గ్రేటర్ అధ్యక్షుడు మంద నవీన్ అధ్యక్షతన మంగళవారం దిల్‌సుఖ్‌నగర్ బీసీ హాస్టల్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పీడీఎస్‌యూ సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి తీగల శ్యామ్, నాయకులు, శివ, ప్రశాంత్, సాయి, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.


విశ్వకర్మ భగవానుడి యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా విశ్వకర్మ యజ్ఞం

హయత్‌నగర్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని మంగళవారం హయత్‌నగర్ విశ్వకర్మ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో వినాయకనగర్ కాలనీ కమ్యూనిటీహాల్‌లో ఉదయం విశ్వకర్మ భగవానుడి యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో విశ్వకర్మలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ స్వర్ణకార సంఘం గౌరవ అధ్యక్షుడు రాగిఫణి సతీష్‌చారి, చేపూరి యాదగిరిచారి, ప్రవీన్‌చారి, బ్రహ్మాచారి, విజయ ప్రసాద్, మాచర్ల బ్రహ్మాచారి, కొండోజు వెంకటేశ్వర్లు, సంతోషాచారి, కేశవాచారి, ప్రవీన్‌చారి, నాగరాజుచారి పాల్గొన్నారు.

ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం


నాగార్జున కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ జంగం శ్వేత


శాలివాహన వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి


విమోచన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

చంపాపేట, సెప్టెంబర్ 17(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కార్పొరేటర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగా మధుసూదన్‌రెడ్డి మంగళవారం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్నారు. కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపీ లక్ష్మణ్‌లతో కలిసి ఆయన విమోచన దినోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి, నాయకులు గూడూరు అవినాష్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, ముత్యాల వీరారెడ్డి, యోగి రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున కాలనీలో..

సైదాబాద్: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా నాగార్జున కాలనీలో కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు మధుకర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డితో కలిసి విమోచన దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి


మన్సూరాబాద్ పెద్ద చెరువు వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి


జాతీయ పతాకాన్ని ఎగురవేసిన కార్పొరేటర్ పవన్‌కుమార్

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

సైదాబాద్, సెప్టెంబర్ 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని మంగళవారం చంచల్‌గూడలోని జైళ్ల శాఖ డీజీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జైళ్ల శాఖ ఐజీలు వై.రాజేష్, మురళీబాబు, డీఐజీలు డాక్టర్ శ్రీనివాస్, సంపత్, అధికారులు శ్రీమాన్ రెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయం, ఓల్డ్‌మలక్‌పేటలోని వికలాంగుల కార్పొరేషన్ కార్యాలయం, వ్యవసాయమార్కెట్ కార్యాలయం, పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ కార్యాలయం, బడంగ్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయం, జిల్లెలగూడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంతో పాటు మీర్‌పేట్‌కార్పొరేషన్ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.


ప్రజాపాలన దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా


మీర్‌పేట్‌లో ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న మేయర్ దుర్గ, డిప్యూటీ మేయర్ విక్రమ్‌రెడ్డి, కమిషనర్ జ్ఞానేశ్వర్ తదితరులు


తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న చైర్‌పర్సన్ అనురాధరాంరెడ్డి


బడంగ్‌పేట్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మేయర్ పారిజాతారెడ్డి.. పాల్గొన్న కమిషనర్ రఘు తదితరులు


జిల్లెలగూడ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి


పెద్దఅంబర్‌పేట్ మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛత హీ సేవా ప్రతిజ్ఞ చేస్తున్న చైర్‌పర్సన్ స్వప్న తదితరులు